



HAPPY Independence DAY

క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

బుధవారం 14-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# కన్నుల పండుగగా గోదా రంగనాథుల కళ్యాణం



నిర్మల్ జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైనటువంటి దేవరకోటలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం గోదా రంగనాథుల కళ్యాణ ఉత్సవము నిర్వహించారు. వేద పండితులు వైష్ణవ ఆగమన శాస్త్రం ప్రకారం ప్రథమంగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం క్రతువును నిర్వహించారు. మానవ కళ్యాణం దంపతుల ఆనందానికి వంశాభివృద్ధికి ఎలా దోహద పడుతుందో అలాగే ఆ భగవంతుల కళ్యాణం చేసినప్పుడు ఈ జగత్ లో నివసిస్తున్న ప్రతి ప్రాణి సుభిక్షశీగా ఉంటుంది అని వేద పండితులు వివరించారు. గోదా రంగనాథుల కళ్యాణ విశిష్టత గురించి ప్రధాన ఆచార్యులు వివరించడం జరిగింది. వధూవరుల ప్రవరను



## నేరాల నియంత్రణకు నాకా బంది నిర్వహణ

- జిల్లావ్యాప్తంగా 28 చెక్ పోస్టు లు ఏర్పాటు
- సాయంత్రం 8:00 గంటల నుం డి రాత్రి 10:30 వరకు జిల్లాలో పూర్తిగా సరిహద్దుల్లో, పట్టణా ల్లో ఏకకాలంలో నాకా బంది ని ర్వహించిన జిల్లా పోలీసులు
- చట్ట వ్యతిరేక కార్యకలాపాల కు, అక్రమ రవాణల కు చెక్
- 37 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు, 8 నంబర్ ప్లేట్ లేని వాహనాలు స్వాధీనం
- జిల్లావ్యాప్తంగా సరైన ధ్రువప త్రాలు లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- జిల్లావ్యాప్తంగా ఏకకాలంలో నాకాబంది నిర్వహించిన అన్ని పోలీసు స్టేషన్ అధికారులు, సి బ్బంది
- జిల్లాతో మహారాష్ట్ర సరిహద్దు ల్లో, అంతర జిల్లా సరిహద్దుల్లో, పట్టణాల్లో వాహన తనిఖీలు

2లో

## సీఎం పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

చనాక--కోరాట పంప్ హౌస్ వ ద్ద ఏర్పాట్లను పరిశీలించిన కలె క్టర్, ఎస్పీ



2లో

# తోకల శ్రీనివాస్‌రెడ్డి స్థాయిని మరిచి విమర్శించే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్‌రెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** అనుచిత వ్యాఖ్యలు చేసే ముందు తమ స్థాయి ఏమిటో గుర్తు పెట్టుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్‌రెడ్డి అన్నారు. ఒక మున్సిపల్ కార్పొరేటర్ హోదాలో ఉన్న తోకల శ్రీనివాస్‌రెడ్డి నాలుగు సార్లు ఎమెలల్యేగా ప్రకాష్‌గౌడ్ ప్రజల చేత ఎన్నుకోడిన ప్రజాప్రతినిధిపై అనుచిత వాఖ్యలు చేయడం పూర్తిగా ఖండనీయమన్నారు. ప్రజాప్రతినిధులు తమ స్థాయి, భాష, సంస్కారాన్ని గుర్తుంచుకోని మాట్లాడాలన్నారు. రాజేంద్రనగర్ నియోజవర్గాన్ని నాలుగు సార్లు గెలిచిన ప్రపజల తీర్పు, ఆనాయకుడిపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. ప్రజల మద్దతు లేకుండా ఎవరూ పదవుల్లో నిలబడలేరు అనే వాస్తవాన్ని గుర్తించాలన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ పరిపక్వతకు నిదర్శనం కాదు అన్నారు. ముందు ఆత్మవిమర్శ చేసుకోవడం అవసరమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ శాసన సభలోనూ, ప్రభుత్వ స్థాయిలోనూ నిరంతరం పోరాటం చేసిన విషయం ప్రజలందరికి తెలుసు అన్నారు. ప్రజలు పదే పదే ఆయన్నే ఎన్నుకోవడం ఆయన పనితీరుపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్‌లో విలీనం చేస్తారన్న అంశంపై ఎలాంటి అధికారిక జీవో రాకముందే మొదటిగా రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపిన నాయకుడు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌నే అని గుర్తు చేశారు. ప్రజల హక్కుల కోసం ఆయన పోరాటం నిరంతరం కొనసాగిస్తారన్నారు. లేని జీవోల గురించి ఆధారంలేని లీకుల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించడం బాధ్యతారాహిత్యానికి ఉదాహరణ అన్నారు.



ప్రభుత్వ నిర్ణయాలు అధికారికంగా వెలువడిన తర్వాత మాత్రమే స్పందించాలన్నారు. ముఖ్యమంత్రిపై అనుచిత వాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. రంగారెడ్డి జిల్లా నాయకులు సమిష్టిగా ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వగా సీఎం కూడా ప్రజలకు అన్యాయం జరగనివ్వనని స్పష్టంగా తెలిపారన్నారు. ప్రజాప్రతినిధులు ఎవరు మెప్పుకోసం కాకుండా ప్రజల సమస్యల పరిష్కారానికే పని చేయాలన్నారు. ఐదేళ్లకు ఒకసారి మాత్రమే కనిపించే నాయకత్వం ప్రజలకు ఉపయోగపడదని గుర్తించాలన్నారు. మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సరికాదన్నారు. అన్ని మతాలను గౌరవించడం భారతదేశ సంప్రదాయం మతపరమైన వాఖ్యలతో సమాజంలో విభేదాలు సృష్టించడం బాధ్యతాయుత రాజకీయానికి విరుద్ధమన్నారు. సంబంధిత కార్పొరేటర్ తన వాఖ్యలపై పునరాలోచన చేసి భవిష్యత్తులో బాధ్యతాయుతంగా, గౌరవప్రధంగా మాట్లాడాలని సూచిస్తున్నామన్నారు. లేకపోతే ప్రజలు తగిన రీతిలో స్పందించే పరిస్థితి వస్తుందన్నారు.



# సీఎం పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**ఆదిలాబాద్ (క్రైమ్ మిర్రర్):** ఈ నెల 16న రాష్ట్ర ముఖ్య మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి, ఇతర మంత్రులు, ఉ న్నతాధికారులు జిల్లాలో పర్య టించనున్న నేపథ్యంలో, ఏర్పా ట్లను ముమ్మరం చేయాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారు లను ఆదేశించారు. మంగళ వారం భోరాజ్ మండలం హాతీ ఘాట్ గ్రామంలోని చనాక-- కో రాట బ్యారేజీ పంప్ హౌస్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలి సి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, చనాక- కో రాట ప్రాజెక్టు ప్రారం భోత్సవా నికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజ రవుతున్నందున ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్య లు చేపట్టాలని సూచించారు. భద్రతా, ప్రోటోకాల్ పరంగా తీ సుకోవాల్సిన జాగ్రత్తలపై సం బంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. హేలీ పాడ్ వద్ద అగ్నిమాపక, వైద్య సిబ్బంది ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్య టన సాఫీగా సాగేలా అన్ని శా ఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని ఆయన ది శానిర్దేశం చేశారు. ఎస్పీ మాట్లా డుతూ, భద్రత కారణాల దృ ష్ట్యా గుర్తింపు కార్డులతో పాటు పాస్ లు ఉన్న వారిని అనుమ తించడం జరుగుతుందని, ప టిష్ట బందోబస్తు ఏర్పాటు చే యడం జరుగుతుందనీ, అం దుకు గ్రామస్తులు, అధికారులు సహకరించి కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలన్నారు. అంతకుముందు కలెక్టర్, ఎస్పీ లు హెలిపాడ్ ప్రాంతాన్ని, పం ప్ హౌస్, ప్రధాన కాలువ, ప్రధా న కాలువ డెలివరీ సిస్టమ్ (డి సి) వద్ద జరగబోయే పూజా కా ర్యక్రమ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలా దే వి, రాజేశ్వర్, ఆదిలాబాద్ ఆర్డీ ఓ స్రవంతి, నీటి పారుదల శా ఖ ఎస్ఈ విశ్వ కళ్యాణ్, ఇంజ నీర్లు, తహసీల్దార్లు రాజేశ్వరి, శ్రీనివాస్, అగ్ని మాపక, వైద్య, రెవెన్యూ ఇతర శాఖల అధి కా రులు తదితరులు పాల్గొన్నా రు.



# అశేష భక్త వాహిని మధ్య జరిగిన కళ్యాణోత్సవం

చదువుతూ గోదా రంగనాథుల కుటుంబ గొప్ప దనాన్ని వివరించారు. ఈ గోదా రంగనాథుల కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. గత నెల రోజులుగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస కార్యక్రమాలు చాలా అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమం అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నవీన్, వేద పండితులు, ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీనివాస్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు నాకా బంది నిర్వహణ

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 13,:** గత రాత్రి 8 గంటల నుండి పదిన్నర గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో నాకా బంది నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 20 పోలీస్ స్టేషన్ ల పరిధిలో 28 చెక్పోస్ట్ లను ఏ ర్పాటు చేసి చట్ట వ్యతిరేక కా ర్యకలాపాలు అక్రమ రవాణాల కు అడ్డుకట్ట వేశారు. నిబంధన లు అతిక్రమించి నంబర్ ప్లేట్ లేకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ చే స్తూ, లైసెన్స్ లేకుండా తిరుగు తున్న వాహనదారులపై చర్య లు తీసుకోవడం జరిగిందని తె లిపారు. అసాంఘిక కార్యకలా పాలు జరగకుండా మహారాష్ట్ర తో సరిహద్దుతో ఉన్న అన్ని పో లీస్ స్టేషన్ ల పరిధిలో చెక్ పో స్ట్ లను ఏర్పాటు చేసి కట్టడి చేయడం జరిగిందని తెలిపా రు. గత రాత్రి ఆదిలాబాద్ ప ట్టణంలో జిల్లా ఎస్పీ స్వయం గా పాల్గొని మైనర్లు వాహనా లు నడుపుతున్న క్రమంలో పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా ఆటో డ్రైవ ర్లు ద్విచక్ర వాహనదారులను పరిశీలించారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానాలు విధించా రు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజ ల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సిఐ లు ఎస్సైలు సిబ్బంది జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేష న్ల పరిధిలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై అవగాహన

**-జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**చౌటుప్పల్.జనవరి 13. క్రైమ్ మిర్రర్:** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మంగళవారం చౌటుప్పల్ పురపాలక సంఘంను సందర్శించారు. ఈ సందర్భంగా వార్డు ఆఫీసర్లకు,బిల్ కలెక్టర్ లకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి పోలింగ్ బూత్ నందు ప్రాథమిక వసతుల కల్పన, మంచినీటి,వసతి విద్యుత్ వసతి, వెంటిలేషను,కిటికీలు, డోర్స్, టాయిలెట్ ఫెసిలిటీస్, ర్యాంపు మొదలైనవి అన్ని వసతులు సరిగా ఉండేటట్లు చూసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఎలక్షన్ ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్క ఉద్యోగి సక్రమంగా పనిచేయాలని, ఎలక్షన్ ప్రక్రియ ముగిసేంతవరకు సెలవులు పెట్టకూడదని సిబ్బందికి సూచించారు. ప్రతి ఉద్యోగి ఏ రాజకీయ పక్షానికి అనుకూలంగా వ్యవహరించకూడదని తెలిపారు. రాజకీయ పార్టీలకు అనుకూలంగా ప్రవర్తించిన ఉద్యోగిపై చట్టపరమైన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ ల వివరాలను మంగళవారం విడుదల చేయనైనదని కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి అదనపు కలెక్టర్ కు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి,ఆర్వో అంజయ్య,సీనియర్ అసిస్టెంట్ దీప,రఘుపతి,వార్డ్ ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు,మున్సిపల్ కార్యాలయ అన్ని విభాగాల వారు సమావేశంలో పాల్గొన్నారు.

# ఆర్కె 4 గడ్డ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: మంత్రి వివేక్ వెంకటస్వామి

**మార్నింగ్ వాక్ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి**

**పట్టణ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు**

**రామకృష్ణాపూర్ జనవరి 13: (క్రైమ్ మిర్రర్):** రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కె-4 గడ్డ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. మంగళవారం ఉదయం పట్టణంలో పలు వార్డులలో మార్నింగ్ వాక్ నిర్వహించిన ఆయన, స్థానికులతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్కె--4 గడ్డ వాసులు సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల కారణంగా ఏర్పడుతున్న దుమ్ము, ధూళితో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత పదేళ్లుగా ఈ సమస్యలు ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి, దుమ్ము స్థాయిని తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, బ్లాస్టింగ్ ఉధృతిని నియంత్రించి ఇళ్లకు నష్టం కలగకుండా చూడాలని సింగరేణి జీఎంను ఆదేశించినట్లు తెలిపారు. బాధితుల పునరావాసానికి సంబంధించి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సింగరేణి భూముల్లో ఉన్న నివాసాల సమస్యల



పరిష్కారం, జీఓ నెం.76లో సడలింపుల అంశంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధికి ఇప్పటికే రూ.15 కోట్లు మంజూరయ్యాయని, టెండర్ల ప్రక్రియ పూర్తయిందని ఎమ్మెల్యే వెల్లడించారు. మరో 15--20 రోజుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు డి కొండ శ్యామ్ గౌడ్, గాండ్ల సమ్మయ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలు ప్రారంభం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడల పోటీల సందర్భంగా క్రీడల జెండాను గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జెండాను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఆవిష్కరించారు. ముగ్గుల పోటీలను ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మాజీ ఎంపిటిసి దేశ బోయిన స్వరూప లు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా వెలిమినేడు గ్రామంలో ముగ్గుల పోటీలు,కబడ్డీ, వాలీబాల్ క్రికెట్ మొదలగు క్రీడలు ఆనవాయితీగా నిర్వహించడం



జరుగుతుంది. గ్రామంలో యువతీ యువకులు ఈ క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నాగేష్, మాజీ ఎంపీటీసీలు ఆరూరి శ్రీను, నెలికంటి నరసింహ, ఎనిమిదో వార్డు సభ్యులు నాతి కిరణ్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పంది నరేష్ మండల ఉపాధ్యక్షులు కూనూరు గణేష్, గోలి సాయికిరణ్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్, ప్రజా సంఘాల నాయకులు దేశ బోయిన లింగస్వామి, దేశబోయిన నర్సింహా, నాతి వెంకట్రామయ్య, అరూరి దుర్గయ్య, సుర్కంటి మోహన్ రెడ్డి, ఆరూరి శంబయ్య, అరూరి నరసింహ, ఆడెపు రమేష్, గడ్డం నర్సిరెడ్డి,సాయి రాం,మామిడి రాములు మెరుగుమల్ల శ్రీశాంత్,లింగయ్య,మేడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు



# ఓటర్ల పోలింగ్ కేంద్రాల వివరాలు విడుదల

**-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి**

**చౌటుప్పల్.జనవరి 13. క్రైమ్ మిర్రర్ :** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం ఉదయం డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్స్ నమూనా ఓటు వినియోగ కేంద్రాలు వివరాలను చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో విడుదల చేశారు. ఓటర్లు వారి పోలింగ్ స్టేషన్ కేంద్ర వివరాలను మున్సిపల్ కేంద్రంకు వచ్చి చూసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఓ అంజయ్య,సీనియర్ అసిస్టెంట్ దీప రఘుపతి, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకవర్గం తీర్మానం చేసిన తీర్మానాలను అమలు చేయాలి



**సశీస్థాన్ నారాయణపురం, జనవరి 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సశీస్థాన్ నారాయణపురం మా గ్రామంలో అక్రమ కట్టడాలను తొలగించాలనే ఉద్దేశంతో ఈ నెల 07వ తేదీన గ్రామసభ ఏర్పాటు చేయబడింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎన్నికైన నాటి నుండి అక్రమ కట్టడాల తొలగింపుపై మొదటి పాలకవర్గ సమావేశంలోనే తీర్మానం చేయబడిన విషయం గ్రామ ప్రజలందరికీ తెలిసిందే. అయితే అనివార్య కారణాల వల్ల మా గ్రామానికి చెందిన వావిళ్ల యాదయ్య కటింగ్ షాప్‌కు సంబంధించిన పిల్లర్లను తొలగించి, గతంలో ఉన్నట్లుగా డబ్బా వేసుకునేలా నిర్ణయం తీసుకోబడింది. ఈ విషయమై ఉప సర్పంచ్ తో పాటు 8 మంది వార్డు సభ్యులు (10వ వార్డు సభ్యులు వంగూరి శ్రీను తప్ప) ఏకాభిప్రాయంతో మంగళవారం నారాయణపురం మండల కేంద్రం లో ఎంపీడీఓ కార్యాలయం లో గ్రామ పంచాయతీ పాలకవర్గం చేసిన తీర్మానం కాపీ ఇవ్వలని పాలకవర్గం తీర్మానం చేసిన తీర్మానం ను అమలు చేయాలని గ్రామంలో ఉన్న అక్రమ కట్టడాలను తొలగించి గ్రామ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరుతూ ఎంపీడీఓ కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. సానుకూల స్పందనతో మా గ్రామ అభివృద్ధికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాము.

# పెట్రోల్ బంకు నిర్వహణకు స్థల పరిశీలన

**చౌటుప్పల్.జనవరి 13. క్రైమ్ మిర్రర్:** మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా మహిళలను అభివృద్ధి పథంలో నడపడం కోసం పెట్రోల్ బంక్ యాదాద్రి భువనగిరి జిల్లా సమాఖ్య కు మంజూరు కావడం జరిగింది. పెట్రోల్ బంక్ నిర్వహణకు సంబంధించి స్థల పరిశీలనను మంగళవారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని సర్వేనెంబర్ 486 లో గల 20 గుంటల భూమిని జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు డిఆర్డిఓ నాగిరెడ్డి, తాహసిల్దార్ వీరా బాయి, ఆర్ ఐ రామ్ రెడ్డి,ఏపీఎం యాదయ్య, మండల సమాఖ్య కమిటీ మెంబర్ల తో కలిసి పరిశీలించారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కు అందజేత

**చౌటుప్పల్.జనవరి 13. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం,దామేర గ్రామానికి చెందిన బోరం కౌసల్య కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ఒక లక్ష రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కును చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, దామేర గ్రామ సర్పంచ్ సాతిరి శ్రీధర్ రావు ల చేతుల మీదుగా లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్కి దిలీప్, మున్సిపల్ నాయకులు భత్తుల విప్లవ కుమార్ గౌడ్,రావుల స్వామి,చింతల సాయిలు, పెదగొని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పంతంగి గ్రామ పాలకవర్గానికి ఘన సన్మానం



**చౌటుప్పల్.జనవరి 13. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, పంతంగి గ్రామ సర్పంచ్ గా కాకి శ్రీలతసుందర్, ఉపసర్పంచ్ గా బోయ సదానందం,వార్డ్ సభ్యులు గా సప్పిడి లింగారెడ్డి ,సప్పిడి ప్రభాకర్ రెడ్డి,మాదగోని పరమేశ్వరిశంకర్,బోయ హరితకిరణ్ గుండెపురం ప్రతిభనరేష్,బండ శేఖర్,అంతటి సౌజన్య ప్రవీణ్ కుమార్, గాడుదుల శ్వేతాప్రవీణ్,రత్నం శ్రీకాంత్, బొమ్మగాని రాజశేఖర్, అవనగంటి వెంకటేష్ లు ఎన్నికైన సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు ఆధ్వర్యంలో మంగళవారం అందరికి శుభాకాంక్షలు తెలియజేసి సార్ వాళ్ళతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చింతల శ్రీకాంత్ ,గ్రామ పంచాయితీ సిబ్బంది గుడ్డేటి పాపయ్య, మలిగె వేణు,బోడిగే లక్ష్మీపతి, బోయ వెంకటేష్,మీసాల లింగయ్య,బోయ శంకరయ్య,రొడ్డ సుక్కణమ్మ,బోయ అండాలు,రొడ్డ జయమ్మ, పాల్గొన్నారు.

## వాగ్దానం నెరవేర్చిన సర్పంచ్ లింగరాజు యాదవ్

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మంచి నీటి సమస్యలను పరిష్కరించారు. వివరాలలోకి వెళ్తే మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్ ఎన్నికల సమయంలో గ్రామంలో మంచినీటి కొరతను తీరుస్తానని ఆమె కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో నూతనంగా నాలుగు బోర్లను వేయించడంతో పాటు గ్రామంలోని రెండు ఓవర్ హెడ్ ట్యాంకులకు పైపులైన్లను ఏర్పాటు చేసి గ్రామస్తుల దాహార్తిని తీర్చారు. గత కొన్ని నెలల నుండి గల మంచినీటి కష్టాలను తొలగించి సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న శుభ తరుణంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యాన్ని అందించిన సర్పంచ్,పాలక మండలి సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ దుర్మరణం

**చౌటుప్పల్.జనవరి 13. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ కోల నరేష్ కుమార్ (38)విధి నిర్వహణలో ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన చౌటుప్పల్ పురపాలక పరిధిలో చోటుచేసుకుంది.సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... ఈనెల 12 సోమవారం రాత్రి క్రైమ్ బీసీ డ్యూటీలో భాగంగా సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో రోడ్లపై వాహనాలు ఆగితే దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందువల్ల ముందు జాగ్రత్తగా చౌటుప్పల్ బస్టాండ్ ఏరియా నుండి బోర్రలగూడెం గ్రామ స్టేజి వరకు తోటి కానిస్టేబుల్ భరద్వాజ్ తో కలిసి టిఎస్ 05పిఏ 6926 క్రైమ్ బిసి వాహనంపై విధులు నిర్వహిస్తుండగా ఈనెల 13వ తేదీ మంగళవారం తెల్లవారుజామున ధర్మోజీగూడెం స్టేజి రాకముందు తిరుమల వెంచర్ ఆర్చి వద్దకు విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్స్ చేరుకోగా హైదరాబాదు నుండి విజయవాడ రూట్ లో వాహనాల ఆగినట్లు అనిపించి రోడ్డు పక్కన బైకు ఆపి ఉదయం సుమారు మూడు గంటల సమయంలో కానిస్టేబుల్ కోల నరేష్ కుమార్ రోడ్డు అవతలకు దాటుచుండగా హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్ళు రోడ్డులో గుర్తు తెలియని వాహనం డ్రైవర్



అతివేగంగా,అజాగ్రత్తగా వాహనం నడిపి కానిస్టేబుల్ నరేష్ కుమార్ ను ఢీకొట్టగా తలకు, శరీర భాగాలకు బలమైన గాయాలై కానిస్టేబుల్ కోల నరేష్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సిఐ తెలిపారు. తోటి కానిస్టేబుల్ భరద్వాజ్ ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడు కోల నరేష్ కుమార్ మునగాల మండలం, ఎస్ఎం పేట గ్రామానికి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నట్లు సిఐ తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న తమ తోటి కానిస్టేబుల్ మృతి చెందడంతో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో తీవ్ర విషాదం నెలకొంది. జరిగిన రోడ్డు ప్రమాదంపై పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# నాడే కాదు,ప్రతి తరానికి వివేకానంద దారిదీపంలా నిలుస్తారు

**-ఆదర్శ యూత్ అధ్యక్షుడు పొట్టబత్తిని యాదగిరి**

**చౌటుప్పల్, జనవరి 13(క్రైమ్ మిర్రర్):** నాడే కాదు,ప్రతి తరానికి వివేకానంద దారిదీపంలా నిలుస్తారని ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు పొట్టబత్తిని యాదగిరి అన్నారు. మండల పరిధి ఎల్లంబావి గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని నూతనంగా స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి యూత్ అధ్యక్షులు పొట్టబత్తిని యాదగిరి, గ్రామసర్పంచ్ గంజి వనజ-కృష్ణ లు పాల్గొని విగ్రహన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా పొట్టబత్తిని యాదగిరి మాట్లాడుతు..తమ ప్రభోదాత్మకత ప్రసంగాలతో భారత్ కే కాకుండా ప్రపంచానికి ఆత్మబంధువుగా నిలిచారు స్వామి వివేకానంద.ప్రధానంగా, యువతను మేల్కొల్పి, వారిని కార్యోన్ముఖుల్ని చేయడానికి ఆయన ఎంతగానో ప్రయత్నించారని తెలిపారు. ఆత్మవిశ్వాసం అంటే ఎంతటి కార్యాన్నైనా, సాధించవచ్చని పిరికితనం మనిషిని నిర్వీర్యం చేస్తే, ఆత్మవిశ్వాసం విజయ తీరాల వైపు నడిపిస్తుందని ఆయన సూచించినట్లు తెలిపారు. లక్ష్య సాధనలో అవరోధాలు ఎన్నో ఎదురవుతాయని ఆయన నిస్పృహ చెందకుండా అనుకున్న గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులతో



పాటు,వ్యక్తిగత విజయాన్ని సమాజ అభివృద్ధిని ఆశించే ప్రతి ఒక్కరు వివేకానంద సూక్తులను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు గుర్రం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి జెల్ల శోభన్, సంస్కృతిక కార్యదర్శి ఇమ్మడి ఈశ్వర్, కోశాధికారి ఏలే మురళి, క్రీడల కార్యదర్శి వనం రాఘవేందర్,కార్యవర్గ సభ్యులు దీకొండ శ్రీనివాస్, దీకొండ కాంతయ్య, తాటి జానకిరాములు, బత్తుల హరీష్, పున్న సురేష్, ఎల్లంబావి, కొయ్యలగూడెం గ్రామపంచాయతి పాలకవర్గం, మాజీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి పండుగ సంబరాలు

**గంగిరెద్దుల విన్యాసాలు ,హరిదాసు సందడి**

**కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మన సంస్కృతి సంప్రదాయాల కు ప్రతిరూపాలైన భోగిమంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు మంగళవారం ప్రదర్శించారు. పట్టణ చరిత్రలో తొలిసారిగా ఆలయ కమిటీ చైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు విచ్చేసి సంబరాల్లో పాలుపంచుకున్నారు. ముందుగా స్థానిక శివాలయంలో పూజలు చేసిన అనంతరం సన్నాయి, మేళతాళాల చప్పుడుతో కాగడా జ్యోతితో అమ్మవారి ఆలయం వద్దకు విచ్చేసి భోగి మంటలను వెలిగించారు. చైర్మన్, డైరెక్టర్లు, పట్టణవాసులు, మహిళలు ఉత్సాహంగా డీజే సాంగ్స్ తో నృత్యం చేశారు. హరిదాసు సందడి చేశాడు. మహిళలు చిన్నారులు హరిదాసుతో ఫోటోలు దిగి సంబరపడ్డారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, వరకాంతం నరసింహారెడ్డి, వనమా నిఖిల్ కుమార్, పట్టణ



ప్రముఖులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, తెరేటుపల్లి హనుమంతు, పాటి మాధవరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపురి కృష్ణ, పందిరి రమేష్, గుండెబోయిన సైదులు, బొబ్బలి రామ్ రెడ్డి, బెల్లి సత్తయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, జిట్టా రవి, సిల్వేరు శేఖర్, బూర్గు కృష్ణయ్య, ఏళ్ల బయన్న, బుస శ్రీనివాస్, రాపోలు లక్ష్మయ్య, అల్లే శ్రీహరి, మధు, కుమ్మరి రవి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చౌటుప్పల్,జనవరి 13. క్రైమ్ మిర్రర్ :** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన కళ్యాణ లక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి ఆదేశాల మేరకు చౌటుప్పల్ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీ చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ లక్ష్మి 49 చెక్కులను, సీఎం రిలీఫ్ ఫండ్ 34 చెక్కులను మంజూరైన లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎమ్మార్వో వీరబాయి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ ,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్,రెవిన్యూ అధికారులు బాణాల రామ్ రెడ్డి, సుధాకర్ రావు,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు, జిపిటి లు, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, బొంగు జంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత

**చౌటుప్పల్, జనవరి 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల లింగవారిగూడెం శుభం గార్డెన్ లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ మేన మామ కుమారుడు భువనగిరి ఫేరోజ్ భాయ్ వివాహ (వలీమా) వేడుకలో నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,జనగాం గ్రామ సర్పంచ్ లోడే రఘు,చౌటుప్పల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చోటే బాబా,ఉమ్మడి నల్లగొండ జిల్లా సేవాదళ్ మాజీ సెక్రటరీ మహ్మద్ జానీ,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, గడ్డం యాదగిరి,సిపిఐ జిల్లా నాయకులు బైకానీ శ్రీనివాస్ యాదవ్,వార్డు సభ్యులు మంచాల ఏసు,కాంగ్రెస్ నాయకులు శనిగల సైదులు,మంచాల దశరథ,తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి: మారుతున్న పల్లె ముఖచిత్రం.. మరుగున పడుతున్న సంస్కృతి





**హైదరాబాద్, జనవరి 13(క్రైమ్ మిర్రర్):** తెలుగువారి జీవన వైభవానికి, శ్రమజీవుల నిష్కల్మషమైన స్వేదానికి, ప్రకృతి పట్ల మనకు గల అపరిమిత కృతజ్ఞతకు ప్రతిరూపం సంక్రాంతి. ఇది కేవలం కాలచక్రంలో మారే తేదీ కాదు; ధనుర్మాసపు మంచు పొరల సాక్షిగా మొదలై, భోగి మంటల సెగలతో సాగి, కనుమ నాటి కృతజ్ఞతా భావంతో పరిపూర్ణమయ్యే ఒక అపురూప జీవనోత్సవం. ముంగిట రంగుల హరివిల్లులు, గడపకు పసుపు కుంకుమల శోభలు, హరిదాసుల కీర్తనల మధురిమలు, గంగిరెద్దుల సవ్వళ్ళు.. ఇవన్నీ వెరసి మన సంస్కృతికి ఒక నిండుదనం. రైతు ముఖంలో విరిసే నవ్వు, ఆత్మీయ అనురాగాల అల్లిక ఈ పండుగ అసలైన ఆత్మ..

**ఆధునికత వెల్లువలో.. ఆత్మను కోల్పోతున్న పండుగ**

నేడు ఆధునికత వెల్లువలో సంక్రాంతి తన మూలాలను కోల్పోతోందా అనే సందేహం కలగక మానదు. సంప్రదాయం స్థానంలో ఆడంబరం, ప్రకృతితో మమేకం అవ్వాల్సిన చోట కృత్రిమత్వం, సమూహాల ఉమ్మడి ఆనందం స్థానంలో వ్యక్తిగత వినోదం రాజ్యమేలుతున్నాయి. మన మూలాలను విస్మరిస్తూ సాగుతున్న యాంత్రిక జీవనశైలే ఇందుకు నిదర్శనం..

**మట్టి వాసనను కోల్పోతున్నాం.. విజ్ఞానాన్ని విస్మరిస్తున్నాం!**

ధనుర్మాసమంటేనే ప్రకృతికి, మనిషికి మధ్య ఉండే అనుబంధం. వాకిట్లో చల్లే పేడ నీరు క్రిమిసంహారిణిగా పనిచేస్తే, బియ్యపు పిండి ముగ్గులు మూగజీవులకు ఆహారాన్ని అందించేవి. కానీ అపార్ట్‌మెంట్ సంస్కృతి పెరిగాక, పచ్చని నేల కాంక్రీట్ మయమైపోయింది. ఆరోగ్యానిచ్చే పచ్చి మట్టి వాసన స్థానంలో రసాయనాల వాసన వచ్చి చేరింది. అలకడం మర్చిపోయి 'స్టిక్కర్లు' అంటిస్తున్నాం.. ముగ్గు వేయడం మర్చిపోయి 'పెయింట్లు' వేస్తున్నాం. ఇది కేవలం నాగరికత కాదు, మన సంప్రదాయంలో ఉన్న సైన్స్‌ను దూరం చేసుకోవడమే..

**మూగబోతున్న జానపద కళలు**

సంక్రాంతి అంటే కేవలం పిండివంటలు మాత్రమే కాదు.. పల్లె గడప గడపకూ వినిపించే హరిదాసు కీర్తనలు, డూడూ బసవన్నల ఆశీర్వచనాలు. ఒకప్పుడు 'కళాకారులు'గా గౌరవించబడిన వారు, నేడు 'యాచకులు'గా ముద్ర వేయబడటం బాధాకరం. ఒక్కటి గుర్తుంచుకుందాం.. ఒక కళాకారుడు కనుమరుగైతే, ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక జాతి నాగరికత, తరాల నాటి సంస్కృతి మూగబోతుంది..

**వినోదం పేరిట వ్యసనాలు**

ఒకప్పుడు పండుగ అంటే ఊరంతా ఒక్కటై ఆడుకునే ఆటలు. కానీ నేడు పౌరుషానికి ప్రతీకగా భావించే కోడి పందేలు, కోట్లాది రూపాయల జూదంగా రూపాంతరం చెందాయి. పండుగ సంబరాన్ని మూడు రోజుల మత్తుగా మార్చేస్తున్నారు. నేటి తరానికి పండుగ అంటే కొత్త బట్టలు ధరించడం, సినిమా చూడటం, ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం అనే పరిధిలోనే ఉండిపోయింది. మనుషుల మధ్య ఉండాల్సిన ఆత్మీయ అనుబంధాల కంటే, ఆడంబరాల ప్రదర్శనకే ప్రాధాన్యత పెరిగింది.

**కృతజ్ఞతను చాటే 'కనుమ' ఏది?**

వ్యవసాయానికి వెన్నెముకగా నిలిచే మూగజీవాల పట్ల కృతజ్ఞత చాటుకునే రోజు 'కనుమ'. యంత్రాల రాకతో పశువుల సంఖ్య తగ్గడం ఒక ఎత్తు అయితే, ఉన్న పశువుల పట్ల మమకారం సన్నగిల్లడం మరో ఎత్తు. యంత్రాల మీద చూపే శ్రద్ధ, మనకు ప్రాణం పోసే జీవాలపై చూపలేకపోతున్నాం. మన మూలాలను మర్చిపోవడం అంటే, మన అస్తిత్వాన్ని కోల్పోవడమే.

**సంప్రదాయమే మన వారసత్వంలి**

సంక్రాంతి వెనుక ఉన్న ఖగోళ రహస్యాలను, ప్రకృతిలో వచ్చే మార్పులను, ఆ సమయంలో మనం తీసుకునే ఆహారం వెనుక ఉన్న వైజ్ఞానిక విశేషాలను మన పిల్లలకు వివరించాలి.

కళాకారులే మన అలంకారం: వారిని ఆదరించడం మన ధర్మం. కళాకారుడు ఆకలితో ఉన్నప్పుడు ఆ సంస్కృతి మనుగడ సాగించలేదు.

విలువలకే పెద్దపీట : వ్యసనాలకు, దుబారా ఖర్చులకు దూరంగా ఉండి, విలువలకే పెద్దపీట వేయాలి. మన సంస్కృతిని కాపాడుకోవడం మన హక్కు మాత్రమే కాదు, భవిష్యత్ తరాల పట్ల మనకున్న సామాజిక బాధ్యత. ఈ ఏడాది సంక్రాంతిని ఆడంబరాల వేడుకగా కాకుండా, ఆత్మీయతలు పంచే 'ప్రకృతి పండుగ' గా జరుపుకుందాం..

**జి. అజయ్ కుమార్**

## ఆర్ బిఐ సౌజన్యం తో ఆర్థిక అక్షరాస్యత భద్రత పథకాలపై అవగాహన..



**రామడుగు, జనవరి 13(క్రైమ్ మిర్రర్):** రామడుగు మండల పరిధిలోని పరిధిలోని వేదిరా గ్రామంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక అక్షరాస్యత సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం ఎస్బి వై పి ఎం జె జె బి వై, ఎస్ ఎస్ వై, ఏపీ వై, పి పి ఎఫ్, ఎన్ పి ఎస్ పథకాలు, పొదుపులు లోన్ లు , సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. 18 నుంచి 70 సంవత్సరాల వయసులోపు బ్యాంక్ ఖాతాదారులు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అనంతరం 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శనిగరపు అంజన్ కుమార్, స్థానిక ఎస్ ఐ కె రాజ్ కుమార్, ఉప సర్పంచ్ రాజి రెడ్డి, కార్యదర్శి మల్లి కార్జున , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తపల్లి అసిస్టెంట్ మేనేజర్ సంజీవ్, జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్, రామడుగు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు జెట్టిపల్లి అనిల్ కుమార్, ఒ రేణుక, ఈ ప్రవీణ్ కుమార్, సి ఎ లు, ఆసుపత్రి సిబ్బంది, నేరెళ్ల ఆంజనేయులు ,మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లందేవిచెర్వు గ్రామంలో శానిటేషన్, లైటింగ్ పనులను చేయిస్తున్న గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని అల్లందేవిచెర్వు, నాగవారిగూడెం, గొల్లగూడెం, గ్రామాలలోని వీధుల్లో గత రెండు సంవత్సరాలుగా గ్రామ పరిపాలన వ్యవస్థ లేక వీధులన్నీ చెత్త చేదారంతో నిండి ఉండడంతో ఆయా వీధులను శుభ్రపరిచే కార్యక్రమంతో పాటుగా అల్లందేవిచెర్వు గ్రామంలోని కొత్తపేటకు వెళ్లే దారి, నాగవారిగూడెం, గొల్లగూడెం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల వెంట విపరీతంగా కంప చెట్లు పెరిగి ఆ యొక్క చెట్ల కొమ్మలు రోడ్ల మీదికి విస్తరించడంతో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ జెసిబి, డోజర్ల సహాయంతో గత మూడు రోజులుగా గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు గ్రామాలలో గల వీధులను శుభ్రంపరచడంతో పాటుగా ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల వెంట ఉన్న కంపచెట్లను తొలగించి రోడ్లను విస్తరింప చేయడం జరిగింది . ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఓపెన్ ప్లాట్ లలో పిచ్చి మొక్కలు పెరగడం వలన ఆయా ప్లాట్ లలో పాములు ఎలుకలు విపరీతంగా రావడం తోటి ఆ చుట్టుపక్కల ఉన్న నివాసాలలోకి పాములు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి మీ యొక్క ఓపెన్ ప్లాట్లలో పిచ్చి మొక్కలు మొలవకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచే బాధ్యత ఆ యొక్క ప్లాట్ల యజమానులదే కాబట్టి ఎప్పటికప్పుడు ఎవరి ప్లాట్లను వాళ్ళు పరిశుభ్రంగా ఉంచుకొని ఇతరులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా ప్లాటు ఓనర్లదేనని దానితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా గ్రామ ప్రజలదేనని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది దీనితో పాటుగా గ్రామంలో ఉన్న వీధిలైట్లు మరియు హైమాస్టు లైట్లు కూడా బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి ఉపసర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్ వార్డు సభ్యులు సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్ ,సుర్వి వినోద్ కుమార్ గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,అంతటి శివశంకర్ గౌడ్, సుర్వి సురేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,గుండు లింగస్వామి గౌడ్,కారోబార్ అంతటి నాగరాజుగౌడ్ గ్రామపంచాయతీ సిబ్బంది ఏర్పుల నాగేష్, ముక్కెర్ల బిక్షపతి,ఏర్పుల గాలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సంక్రాంతికి గ్రామాన్ని వెలుగులతో నింపేందుకు మునుగోడు సర్పంచ్ రమాదేవి కృషి

- వీధి దీపాల సమస్య పరిష్కారమే లక్ష్యం
- ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పరిష్కారం
- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో
- గ్రామంలో 90 వీధిలైట్లు
- సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్



**మునుగోడు క్రైమ్ మిర్రర్ (జనవరి 13) :** గ్రామంలో వీధి దీపాల సమస్యలు లేకుండా చూస్తాం అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ అన్నారు..మంగళవారం మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలో పలు వార్డులలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ ఆధ్వర్యములో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 90 వీధి దీపాలు,ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి వీధి దీపాలు ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకోని గ్రామాన్ని వెలుగులతో నింపేందుకు వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా,గ్రామంలో అవసరమైన చోట వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని. గ్రామంలో ప్రతి కాలనీలో వీధి దీపాల సమస్య లేకుండా చూస్తామని, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 90 వీధిలైట్లు కాలనీలలో వేయించడం జరిగింది అన్నారు.గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు..ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ, వార్డు సభ్యులు నారగోని అనూష జగన్, సద్దల కళ్యాణి శ్రీశైలం,శ్రీరామోజు వెంకటేశ్వర్లు,ఉప్పునూతల శ్రీశైలం,వివిధ వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు

**చౌటుప్పల్.జనవరి 13. క్రైమ్ మిర్రర్ :** స్థానిక చౌటుప్పల్ విద్యానగర్ కాలనీలో మంగళవారం జిల్లా ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను జిల్లా ఐద్వా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రియాంక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు వారిలోని సృజనాత్మకత వెలికి తీయాలని తెలిపారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, ముఖ్యంగా మహిళలు ఆరోగ్య సమస్యలను అశ్రద్ధ వహించొద్దని తెలిపారు. మహిళల హక్కులు యధావిధిగా అమలు చేయాలని వారికి చదువుకునే హక్కు, ఉద్యోగం చేసే హక్కు ఉందని అన్నారు.అనంతరం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం కమిటీ తరపున ముగ్గుల పోటీలు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐద్వా జాతీయ మహాసభలలో మహిళా మణులు పాల్గొనాలని, మహిళా హక్కుల్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు జయమ్మ, రేష్మ,రజిత,అండాలు తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**లబ్ధిదారులకు గ్రీటింగ్స్ అందచేసిన మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాల రూపంలో అమలు చేస్తున్నారని మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మల్కాజ్గిరి నియోజకవర్గంలో గృహ లక్ష్మి పథకం కింద లక్ష కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయన్నారు. మల్కాజిగిరి 183 డివిజన్ లోని మహంకాళి ఆలయం లైన్,శివాలయం టెంపుల్ లైన్,మరియు పటేల్ నగర్,దుర్గా నగర్,ఓల్డ్ మల్కాజిగిరి వద్ద మంగళవారం మైనంపల్లి హనుమంత రావు డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గ్రీటింగ్స్ ను గృహ జ్యోతి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అర్హులై ఉండి నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించిన పేద, మధ్య తరగతి ప్రజలకు జీరో బిల్లు కింద ఉచితంగానే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఇదే తరహాలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడి చరణ్జిత్ గౌడ్,మహిళ నాయకురాలు భూదేవి,శారద,సీనియర్ నాయకులు కొండ గౌడ్,భాస్కర్,నగేష్ గౌడ్,ఏగొండ చారి,అరుణ్ గోనేకర్, దాస్ మరియు బస్తీ వాసులు పాల్గొనడం జరిగింది.

# ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో కొత్తచెరువులో చేప పిల్లల విడుదల

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తచెరువులో ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఈరోజు ఆ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్, అలందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ , సర్వేల్ సర్పంచ్ చిలకరాజు చందన రాజు చేతుల మీదుగా చేప పిల్లలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆరోగ్యవంతమైన చేపలను అందించడంతోపాటు గ్రామీణ యువతకు ఉపాధిగా కూడా ఈ చేపల పెంపకం ఉపయోగకరంగా ఉంటుందని దీనికి సహకరించిన ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కి గ్రామపంచాయతీ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి,ఉపసర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్ వార్డు సభ్యులు సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్,అంతటి శివశంకర్ గౌడ్,సుర్వి సురేష్ గౌడ్,సుర్వి లింగస్వామి గౌడ్,గుండు లింగస్వామి గౌడ్, నాగరాజు గౌడ్, ఫౌండేషన్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# మాషుఖ్ అలీ వీడ్కోలు సమావేశంలో పాత్రికేయ బృందం

**- భావోద్వేగాలతో మాషుఖ్ అలీ కి సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు**

**- మాషుఖ్ అలీ సేవలతో ప్రజల హృదయాన్ని దోచుకున్నాడు : ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మిన్నుబాయ్**

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మాషుఖ్ అలీ తోటి సిబ్బంది పట్ల ఆప్యాయత, వైద్యంలో వారి సేవలు, ప్రజలు మరియు సిబ్బంది మర్చిపోలేరని అన్నారు పి హెచ్ సి, సిబ్బంది మరియు వైద్యులు. మంగళవారం రోజు అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మాషుఖ్ అలీ హెల్త్ సూపర్వైజర్, గత మూడు సంవత్సరాలుగా, అంబట్ పల్లి పరిధిలో సేవలు అందించి, హెల్త్ ఎక్స్టెన్సర్ ఆఫీసర్ గా పదోన్నతి పొంది, బదిలీపై వెళ్లడంతో, అంబటి పెల్లి పిహెచ్సి కాళేశ్వరం పిహెచ్సి లకు సంబంధించిన వైద్యులు మరియు వైద్య బృందం, సన్మాన కార్యక్రమం నిర్వహించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య బృందం మరియు వైద్యులు మాట్లాడుతూ,మాషుఖ్ అలీ 2023లో అంబటిపల్లి పిహెచ్సి పరిధిలో హెల్త్ సూపర్వైజర్ గా, బాధ్యతలు స్వీకరించి, గ్రామాల్లో ప్రజలకు వైద్య సదుపాయం అందించడంలో, క్రియాశీలక పాత్ర పోషించి అంబటిపల్లి పీహెచ్సి కు, వెన్నె తెచ్చేలా చేసిన ఉద్యోగిగా ఉన్నత అధికారుల వద్ద, ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగిందని అన్నారు, పోషణ విలువల విషయంలో మాషుఖ్ అలీ తమ విధి నిర్వహణ బాధ్యతగా, గ్రామాల్లోని ప్రజల్లో, చైతన్యం చేసి వారికి సమయానికి, మందులను అందించడం లో కీలక పాత్ర పోషించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ అధికారి విధి నిర్వహణలో బదిలీ ,పదోన్నతి వెళ్లడం ఒక సహజమైన ప్రక్రియ, కానీ మాషుఖ్ అలీ ఇలాంటి అధికారి, పదోన్నతి పై



బదిలీ అయి వెళ్లడం అంబటిపల్లి పిహెచ్సి పరిధిలోని గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవల విషయంలో, ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న మాషుఖ్ అలీ లాంటి అధికారి బదిలీపై వెళ్లడం, పేద ప్రజలు ఒక నిష్పక్షమైన, నిజాయితీ గల అధికారి, వృత్తిలో సేవా భావం కలిగినటువంటి వ్యక్తిని కూల్ పోవడం జరిగినట్టు అవుతుందని అన్నారు మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మిన్ను బాయ్, అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, పదోన్నతి పొంది బదిలీపై వెళుతున్న మాషుఖ్ అలీ, హెల్త్ సూపర్వైజర్ సన్మాన కార్యక్రమానికి, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు సయ్యద్ జమీల్, పాత్రికేయులు తులసి నగేష్ మునవర్ లతో కలిసి మాషుఖ్ అలీ హెల్త్ సూపర్వైజర్ కు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణి (మెడికల్ ఆఫీసర్), సోనాజీ, లక్ష్మి, విజయ్ కుమార్,సత్య నారాయణ, నర్సింగ్ ఆఫీసర్ స్వప్న రాజరమణయ్య, సుధాకర్, లక్ష్మి, సౌమ్య, సుజాత, బ్యాల, పద్మదేవి, కనకదుర్గ, శైలజ, స్వరూప రాణి, పుష్ప, లావణ్య, కాంటిజెంట్ వర్కర్లు. శ్రీనివాస్, మల్లి శ్వరి, మక్బుల్ పాల్గొన్నారు.

# జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో రోబోటిక్ మిషన్ ను ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జలగం ప్రసాద్

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ )జనవరి 13 :** ఖమ్మం జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో ఉన్న జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మోకాళ్ళు, తొంటి మార్పిడి రోబోటిక్ మిషన్ ను బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఖమ్మం మాజీ మంత్రి జలగం ప్రసాదరావు లు సంయుక్తంగా మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రథమంగా మోకాళ్ళు, తొంటి మార్పిడి సమయంలో రోగులకు నొప్పి తెలియకుండా సులువైన మార్గంలో సర్జరీ చేసేందుకు రోబోటిక్ మిషన్ ను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్(ఎంఎస్), డాక్టర్ రేణుక కు అభినందనలు తెలియజేశారు. మోకాళ్ళు, తొంటి సమస్యతో బాధపడే రోగులు రోబోటిక్ సహాయంతో మార్పిడికి హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు కార్పొరేట్ వైద్యం కోసం వెళ్లేవారు. ఇప్పుడు రోబోటిక్ సహాయంతో చేసే మోకాళ్ళు, తొంటి మార్పిడి మన ఖమ్మంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డాక్టర్ గౌతమ్ తెలిపారు. దింతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద నగరాలకు వెళ్లే ప్రయాస లేకుండా తక్కువ ఖర్చుతో కూడిన మోకాళ్ళు మార్పిడి సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. రోబోటిక్ సహాయంతో మార్పిడి చేసుకున్న రోగులకు



ఖచ్చితత్వం, తక్కువ నొప్పి, వేగంగా కోలుకోవడం, దీర్ఘకాలికంగా మన్నిక లభిస్తాయన్నారు. మోకాళ్ళ మార్పిడితో బాధపడే రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో జాబిశెట్టి హాస్పిటల్ మేనేజ్మెంట్ పారా నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావులతో పాటు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్, భద్రాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, ఆర్టీసీ వెంకటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఖమ్మంలో నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అభిమానులు “వద్దిరాజు రవన్న యువసేన”పేరుతో ప్రచురించిన నూతన సంవత్సర 2026 కేలండర్ ను ఆవిష్కరించారు.నూతన సంవత్సరం సందర్భంగా యువసేన సభ్యులు కొన్నేళ్లుగా కేలండర్ ప్రచురిస్తున్నారు.ఖమ్మం బురహాన్ పురంలోని ఎంపీ రవిచంద్ర క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాల కమల్ రాజ్,తోట రామారావు,మద్రి రంగారావు,గుండ్లపల్లి శేషగిరిరావు, సీనియర్ జర్నలిస్ట్ ఆకుతోట ఆదినారాయణ,యాసా రామారావు, హరిప్రసాద్,వ్యాపారవేత్తలు వేములపల్లి వెంకటేశ్వర రావు,రాంచందర్,యువసేన సభ్యులు గౌరిశెట్టి వినోద్,ఆకుల వినయ్, నానబాల హరీష్ , తుపాకుల సాయి, జూపల్లి ప్రవీణ్ , వారాల గణేష్,మహ్మద్ షారూ,పరికపల్లి జగదీష్, జయంత్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.







## శిల్పారామంలో సందర్శకులను ఆకట్టుకుంటున్న సంక్రాంతి సంబరాలు...

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, బుడబుక్కల, జంగమదేవరుల , ఎరుకలసాని, పిట్టలదొర మొదలైన వారి జానపద కళారూపాలు అన్ని శిల్పారామం లో కొలువుతీరి ఉన్నారు. సందర్శకులు కళారూపాలు ఆదరిస్తున్నారు. సెల్ఫీ లు , ఫోటోలు , వీడియోలు తీసుకుంటున్నారు. మంగళవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కేంద్ర సంగీత నాటక అకాడమీ గ్రహీత శ్రీ కళాకృష్ణ శిశయ్ బృందం ఆంధ్ర నాట్యం ప్రదర్శన లో కుంభ హారతి, విష్ణు కైవారం, దేవి స్వరజతి, సప్తమాతృకలు, ఆధ్యాత్మరామాయణ కీర్తనలు నృత్య ప్రదర్శన కళాకారులూ సునీల్, పద్మ మోహన్, స్రవంతి, హారిక, తన్మయి, నర్తన మొదలైన వారు ప్రదర్శించారు. నార్త్ వేల్స్ నుండి విచ్చేసిన కూచిపూడి కళాకారిణి కుమారి అంజలి గౌరీ రుక్మిణి ప్రవేశ దరువు మరియు మరకత మణిమయ అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## గృహజ్యోతి పట్టాలను అందజేసిన సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలో ని 9వ వార్డులో గృహజ్యోతి పట్టాలను పంపిణీ చేసిన సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కాటం వెంకటేశం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు ఈశ్వర్ ,తిరుమలేష్, మాజీ కౌన్సిలర్ సత్తయ్య, ఎరుపుల పరమేష్, ఎస్కే ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు



# పేద ప్రజల ఇండ్లను నిషేధిత జాబితా నుండి తొలగించాలి

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**మోత్కూర్, జనవరి 13(క్రైమ్ మిర్రర్):** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని సుమారుగా 645 ఇండ్లను ప్రభుత్వం ప్రోహిబిటెడ్ బ్లాక్ లిస్ట్ లో పెట్టడంతో బాధితులు తీవ్రంగా ఇబ్బదులు పడుతున్నారు తరాలుగా నివాసంలో ఉంటున్న ఇండ్లను 22ఎ పెట్టాడంతో ఇందిరానగర్, రాజన్నగూడెం, సాయినగర్ కాలనీ, వడ్డెర వాడ, పద్మశాలి కాలనీ, డ్రైవర్స్ కాలనీ, గాంధీనగర్, సుందరయ్య కాలనీ, కాషావాడ, కొండగడప, భుజలాపురం, అన్నెపు వాడ తో పాటు మున్సిపాలిటీలోని తదితరుల ప్రాంతాల్లో మోత్కూర్ పాఠణంలోని మెయిన్ రోడ్లకు ఉన్న పలు ఇడ్లపై ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయంతో ప్రజల హక్కులను కాలరాస్తూ ఇండ్లను రిజిస్ట్రేషన్స్ కి నోచుకోలేని పరిస్థితి చేసి బ్యాంక్ రుణాలూ కూడా తీసుకోకుండా తరరాలుగా నివాసం ఉంటూ ఇప్పటికే అనేక చేతులు మారి రిజిస్ట్రేషన్స్ చేసుకున్న ఇండ్లను సైతం బ్లాక్ లిస్ట్ పెట్టడంతో తుంగతుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరు చేస్తూ మోత్కూర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ప్రోహిబిటెడ్ బ్లాక్ లిస్ట్ 22ఎ జాబితాలో పెట్టిన ప్రతి ఒక్క ఇంటిని వెంటనే ఆ జాబితా నుండి తొలగించాలని లేదంటే బాధితుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిలిచి నిరంతరం ప్రజా పోరాటాలు చేస్తుంది అని తహసీల్దార్ జ్యోతి కి వినతిపత్రం అందచేసిన బిఆర్ఎస్ పార్టీ మోత్కూర్ మున్సిపాలిటీ



అధ్యక్షులు జంగ శ్రీను,మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతంయాకుబ్ రెడ్డి చిప్పలపల్లి మహేంద్రనాథ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ దాసరి తిరుమలేష్, జిల్లా నాయకులు మర్రి అనిల్ పురుగుల మల్లయ్య గుంటి దేవా డబ్బేటి రమేష్, మాజీ సర్పంచ్ భయ్యని పిచ్చయ్య, సీనియర్ నాయకులు మంచే గోవర్ధన్, చేతరాశి వెంకన్న, దాసరి నరేష్, అన్నందాసు విద్యాసాగర్, కొక బిక్షం, చుక్క వెంకన్న,బందేల శ్రీను, మోరిగాల రాజయ్య,మొరిగాలా శ్రీను, భాషబోయిన బిక్షం, అన్నందాసు మచ్చగిరి, కొమ్ము సైదులు, కూరెళ్ల సైదులు, చుక్క అశోక్, కందుకూరు సురేందర్, దాసరి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# తోట కుటుంబం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు ఉత్సాహంగా పాల్గొన్న గణేష్ నగర్ మహిళా మణులు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** 48వ డివిజన్లోని గణేష్ నగర్ ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు గారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలలో స్థానిక మహిళలు ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులను వేస్తూ విభిన్న రకాల కళలతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసిన మహిళా మణులకు డివిజన్ కార్పొరేటర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ కళా నైపుణ్యంతో ప్రదర్శించిన ముగ్గులను మహిళా జడ్జిలతో పరివేక్షించి ప్రతిభ కనబరిచిన ముగ్గులకు ప్రధమ, ద్వితీయ తృతీయ బహుమతులను జిల్లా దీ=ా నాయకులు =జీజ కృష్ణ, బచ్చు విజయకుమార్, పగడాల నాగరాజు కిరణ్ ముఖ్య అతిథులుతో విజేతలకు బహుమతులను అందించారు అదేవిధంగా ప్రత్యేక 10 బహుమతులను పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతిని అందించి ప్రత్యేక పండుగ శు



భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శాబాసు రమణ,తోకల ప్రభాకర్, రాయల్ నరసింహారావు, రాము, నరసింహ వెంకటప్పయ్య వెంకటేశ్వరరావు వీరస్వామి, విక్రం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ ఆత్మకూరు(ఎం) జనవరి 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం యొక్క క్యాలెండరును ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యామాల అప్పాల రెడ్డి,జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్,జిల్లా అధ్యక్షుడు బోగ చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా హరిరెడ్డి, కోశాధికారి తునికి దశరథ, మండల అధ్యక్షుడు యాస సుభాష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్,జిల్లా గౌరవ సలహాదారులు గజరాజు కాశీనాథ్,జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్,మండల సభ్యులు ఉగ్గే నరేష్,రంగ పరుశరాములు,నరేష్, ముస్తఫా,అనిల్,శివాజీ,శ్రీకాంత్, ప్రవీణ్,నవీన్,ఓంకార్,తదితరులు పాల్గొన్నారు.






# శ్రీ అంధోల్ మైసమ్మ దేవస్థానంలో జరిగిన వేలం పాట

**చౌటుప్పల్.జనవరి 13. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామం పరిధి జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో మంగళవారం దేవస్థానానికి సంబంధించిన వివిధ రకాల వేలం పాటలను నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం... 2026 -27 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకునే వేలము పాటను పర్యవేక్షణ అధికారి బాలకృష్ణ సమక్షంలో నిర్వహించగా మహబూబ్నగర్ జిల్లాకు చెందిన సి.కార్తిక్ 46,05,000 రూపాయలకు దక్కించుకున్నారని తెలిపారు. అలాగే కిరాణా జనరల్ స్టోర్ నిర్వహించుకొను వేలమును నిర్వహించగా దానికి కేవలం ఇద్దరు వేలంపాట దారులు మాత్రమే పాల్గొనడం వలన వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు భోగి ,సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లెపు మాధవరావు

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :**ప్రజలకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు మరియు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియజేసిన మాధవరావు. ఈ సందర్భంగా వల్లెపు మాధవరావు మాట్లాడుతూ భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు అని. అంతే కాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారు అని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్తమార్గంలోకి పయనించాలని దీని అర్థం అని తెలియజేసారు. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభం కానుండటంతో.. కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించేదే భోగి పండుగ అని, ప్రజలందరు సుఖ సంతోషాలతో చక్కటి వాతావరణంలోఆనందయకంగా కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ మరోసారి మీకు భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియజేశారు.



# అభిలాష్ నాయక్ ట్రోఫీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్...

**గత మూడు రోజులుగా ఉత్కంఠతో సాగిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి...**



**దేవరకొండ టౌన్ జనవరి 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలోని జెడ్పీ హైస్కూల్, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన దేవరకొండ యువ నాయకులు నేనావత్ అభిలాష్ నాయక్ ట్రోఫీ కబడ్డీ, క్రికెట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని, విజేత బహుమతులను ప్రజా ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు మరియు కుటుంబ సమేతంగా కలిసి ప్రథమ,ద్వితీయ బహుమతులను అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ దేవరకొండ నియోజకవర్గంలోని గిరిజన ప్రాంత క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ప్రభుత్వం క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రికెట్, కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, విజేత జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. గత వారం రోజులుగా ఉత్సాహభరితంగా కొనసాగిన టోర్నమెంట్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన జట్లను ఎమ్మెల్యే అభినందించారు. క్రీడలు యువతను శారీరకంగా, మానసికంగా బలోపేతం చేయడంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, క్రీడా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ నెరవేర్చిన ఇ.ఎల్వి భాస్కర్

**-జై కేసారం జడ్పీహెచ్ఎస్ లో పాఠశాల వంటగది నిర్మాణ పనులు ప్రారంభం...**



**చౌటుప్పల్.జనవరి 13. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండల పరిధిలోని జై కేసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వంటగది లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గ్రామ ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన సోమవారం వంటగది నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం 24 గంటల్లోనే ఉదయమే పాఠశాల వంటగది నిర్మాణ పనులను తన సొంత నిధులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమ్మ,ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేష్ మాట్లాడుతూ..ఒక్క రోజులోనే స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల వంటగది నిర్మాణానికి సహకరించిన ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దశరథ నాయక్, ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాసు,అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి,వార్డు సభ్యులు నక్క జయసుధ, పాలమాకుల పుష్ప,ఆడెపు గణేష్, భీమిడి రజిత సందీప్, బోనంపాటి స్వాతి బాలరాజు, నాయకులు బోదాసు నరేష్, కోర్పూర్ లింగయ్య, బోదాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

**- బహుమతుల ప్రదాన కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బాను**

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాదేవపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. పోలీస్ శాఖ ఆహ్వాన మేరకు నిర్వహించిన విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమంలో మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా బాను మాట్లాడుతూ "గెలుపు--ఓటములు సహజమే. క్రీడలు యువతలో క్రమశిక్షణను, ఐక్యతను, సహనాన్ని పెంపొందిస్తాయి. ఇలాంటి క్రీడా కార్యక్రమాల ద్వారా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలి" అని పిలుపునిచ్చారు. అలాగే క్రీడలతో పాటు చదువుపై కూడా దృష్టి పెట్టి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని యువతకు సూచించారు. పోలీస్ శాఖ ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం మన తెలంగాణ పత్రిక క్యాలెండర్‌ను పోలీస్ అధికారులు మరియు పాత్రికేయులు సంయుక్తంగా ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో డీఎస్పీ సూర్య నారాయణ, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ పవన్ కుమార్, జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ కోట రాజా బాబు, సర్పంచ్ హసీనా బాను, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, తదితరులు పాల్గున్నారు.






## బీసీ కార్మిక విభాగంలో ఎన్నికైన మాకం చంద్రమౌళి కి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానం...

**దేవరకొండ టౌన్ జనవరి 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలో నూతనముగా ఎన్నికైన బీసీ కార్మిక విభాగం అధ్యక్షులు మాకం చంద్రమౌళి కి మంగళవారం రోజు స్థానిక కోదండ రామాలయంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం గౌరవ సలహా దారులు గాజుల ఆంజనేయులు అడ్వకేట్ శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ.. మన పద్మశాలిలు అన్ని రంగాలలో రాణించాలని, మాకం చంద్రమౌళి మొదటి నుండి తెలంగాణ సాధన ఉద్యమం కోసం ఎంతో చురుకుగా పాల్గొన్నాడని అతనికి ఇప్పుడు వచ్చిన బిసి కార్మిక విభాగంలో అధ్యక్షులు పదవికి పోరాట స్ఫూర్తితో తగిన న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్, కార్యదర్శి పగిడిమర్రి నాగరాజు , కోశాధికారి గాజుల వినయ్ కుమార్, మరియు మహిళ సంగం మహిళలు పాల్గొన్నారు

## అలుగునూరు గ్రామానికి త్వరలో బీటీ రోడ్డు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు అయిందని పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం లింగంపల్లి ఎక్స్ రోడ్ నుండి అలుగునూరు నుంచి పెదనెమిల వరకు నిర్మించనున్న రహదారిని పంచాయతీ రాజ్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏస్ఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ లింగంపల్లి ఎక్స్ రోడ్ నుండి ఆలుగునూరు పెదనెమిల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 318 లక్షలు మంజూరు అయ్యాయని,వారం రోజులలో పనులు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో అలుగునూరు గ్రామ సర్పంచ్ కాస నరేందర్, పంచాయితీరాజ్ ఈఈ మాధవి,డీఇ డి. లింగానాయక్,ఏఈ ఎస్.కళ్యాణ్, సుజన కాంట్రాక్టర్,అలుగునూర్ వాసులు ఇటికాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మొకిల గ్రామపంచాయతీలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**సీఐ వీరబాబు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన**

**'అరైవ్ లైవ్' కార్యక్రమానికి మొకిల గ్రామంలో శ్రీకారం**

**హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి -- సీఐ వీరబాబు**

**ప్రమాదాలేని గ్రామంగా మొకిలను తీర్చిదిద్దాలి**

**ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు**


**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్‌పల్లి మండల పరిధిలోని మొకిల గ్రామపంచాయతీలో మంగళవారం మోకిలా పోలీస్ స్టేషన్ సీఐ వీరబాబు ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహనపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన 'అరైవ్ లైవ్' కార్యక్రమాన్ని 10 రోజుల పాటు ప్రతిరోజూ ఒక కార్యక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున మొకిల గ్రామపంచాయతీలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రత, ట్రాఫిక్ సిగ్నల్స్,



రైట్ వే, యూ-టర్న్, సీట్ బెల్ట్ తదితర ట్రాఫిక్ నియమాలపై వివరించారు. ప్రమాదాలు లేని గ్రామంగా మొకిల గ్రామాన్ని తీర్చిదిద్దాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం హెల్మెట్ తో బైక్ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గిరిరాజు, మోకిలా ఎస్సైలు కోటేశ్వరరావు, రాములు, చెన్నారెడ్డి, సాయి కృష్ణతో పాటు పోలీస్ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ చిట్టంపల్లి శేఖర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌండ్ర సత్యం, గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## మారుతున్న జీవనశైలికి జిమ్ వ్యాయామం తప్పనిసరి :డాక్టర్ తుమ్మల యుగంధర్

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ )జనవరి 13 :** మారుతున్న జీవనశైలికి జిమ్ వ్యాయామం తప్పనిసరి అని కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. ఖమ్మం నగరంలోని ముస్తఫానగర్ కూరపాటి ప్లాజా బొమ్మ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్కన నూతనంగా సిహెచ్. మనోజ్ నగీన, ఎండి సోహెల్ అహ్మద్ వారిచే నూతనంగా ఏర్పాటుచేసిన 'క్లాసిక్ జిమ్ను సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ సమాజ శ్రేయస్సు దృష్ట్యా మంచి ఆరోగ్యాన్ని అందించేందుకు జిమ్ ఏర్పాటు అవసరమని జిమ్ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ... మారుతున్న జీవనశైలికి అనుగుణంగా వ్యాయామం తప్పనిసరి అని, అధునాతన సాధనాలతో ఏర్పాటు చేసిన జిమ్ ను ప్రజలు ముఖ్యంగా యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిమ్ నిర్వాహకులు మనోజ్ నగీన, సోహెల్ అహ్మద్ మాట్లాడుతూ.. క్లాసిక్ జిమ్ ఖమ్మం కేంద్రంగా ముస్తఫా నగర్ లో అందరికీ అనుకూలమైన, విశాలమైన ప్రాంతంలో అందుబాటులో ఉండేవిధంగా ప్రారంభించామని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు అధునాతన సాధనాలతో అనుభవజ్ఞులైన ట్రైనర్లతో ఈ జిమ్ ను స్థాపించామని అన్నారు. అధునాతన కార్డియో పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు.




సభ్యులకు పర్సనల్ ట్రైనింగ్ ఇవ్వబడుతుందని యువత సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి, కృష్ణమోహన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతులందరికీ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు

**అనంతపురం, జనవరి 13(క్రైమ్ మిర్రర్):** రైతులకు ప్రజలకు డాక్టర్ ఆర్ఎస్ఎస్ రామి శెట్టి శివశంకర్ మంగళవారం భోగి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ప్రత్యేక సంక్రాంతి పండుగ మన సమాజంలో ఆనంద స్ఫూర్తిని పెంపొందించాలని, భోగి మంటల కాంతులు ప్రతి ఒక్కరి జీవితాల్లో భోగ భాగ్యాలు నింపాలని, సంస్కృతి సాంప్రదా యాలను మరువక అందరూ కలిసిమెలిసి సంతోషంగా ఈ పండగ జరుపుకోవాలని, ఈ ఏడాదైనా బత్తాయి రైతులకు కలిసి రావాలని భగవంతుని మనసారా కోరుకుం టున్నాను అన్ని అన్నారు. ఈ మకర సంక్రాంతి ఆంధ్ర తెలంగాణ రైతులు ప్రతి ఒక్కరి జీవితాల్లో మరింత ప్రగతితో కూడిన మార్పును తీసుకురావాలని, పండుగ తెచ్చే సంబరాలతో తెలుగు లోగిళ్ళలో,ప్రతి ఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రామి శెట్టి శివశంకర్ ఆకాంక్షించారు.

## సీనియర్ సిటిజన్స్ కూర్చునే బెంచీల తొలగించిన అధికారులు

**గండిపేట(క్రైం మిర్రర్):** సీనియర్ సిటిజన్స్‌కు ఉపయోగంగా ఉండే బెంచీలను తొలగించడంతో వారు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. గోల్డెన్ టెంపుల్ డివైడర్ వేయడం వల్ల సీనియర్ సిటిజన్స్ కూర్చునే బెంచీలు తీసి వేశారు. దీంతో వారు ఎక్కడ కూర్చోవాలో తెలియక మాల్యాద్రినాయుడు ఆధ్వర్యంలో అందరూ కలిసి కుర్చీలు కొని టెంపరరీగా రోడ్డు పక్కన కూర్చుని నిరసన తెలిపారు. అధికారులు ప్రజలకు ఉపయోగంగా వ్యవహరించాలని కానీ ఇలా నిరుపయోగంగా చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## శంషాబాద్ జోన్ ను సైబరాబాద్ కార్పొరేషన్ లో కలపాలి : గాజుల మధు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** హైదరాబాద్ మహానగర పేరుతో నగర శివారు ప్రాంతాలైన మున్సిపాలిటీలను కార్పొరేషన్లను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేయడంలో భాగంగా బడంగ్పేట్, మీర్పేట్ ప్రాంతాలతో పాటు ఇతర మున్సిపాలిటీలతో శంషాబాద్ జోన్గా ఏర్పాటు చేసి దానిని హైదరాబాద్లో విలీనం చేయడాని పూర్తిగా వ్యతిరేకించిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గాజుల మధు. గతంలో పాతబస్తీలో మత కలహాలతో అక్కడి హిందువులు ప్రాణభయంతో తమ విలువైన ఆస్తులను అమ్ముకొని బడంగ్పేట్ సర్కిల్లో ఇల్లు కట్టుకొని ప్రశాంతంగా జీవిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పునర్వ్యవస్థీకరణ ప్రకారం వివిధ కార్పొరేషన్లను కలిపి శంషాబాద్ ను జోన్ గా ఏర్పాటుచేసి హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని, శంషాబాద్ జోన్ ప్రాంతాన్ని హైదరాబాదులో కలపడం వలన ఇక్కడి ప్రజల ప్రశాంతతను దెబ్బతీసేలా ఉండడమే కాకుండా ఈ ప్రాంత అభివృద్ధికి కూడా అడ్డుకట్ట వేసే కుట్ర జరుగుతుందని, శంషాబాద్ జోన్ ను హైదరాబాదులో విలీన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని సైబరాబాద్ కార్పొరేషన్ లో కలపాలని లేనియెడల ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని గాజుల మధు తెలిపారు.

## తిరంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ కైట్ ఫెస్టివల్ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్**

**ఎల్బీనగర్ జనవరి 13,( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** తిరంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుండుమల్ల పాండుగౌడ్ ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ కైట్ ఫెస్టివల్ కార్యక్రమానికి కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైనీస్ మాంజాకు అందరూ నో చెప్పాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని పవన్ కుమార్ అన్నారు. చైనీస్ మాంజా వల్ల మనుషులు, పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నాయని, అందరూ స్వదేశీమాంజనే ఉపయోగించి సురక్షితంగా పండుగలను జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య, వగ్గుల సుందర నారాయణ రాగిరి ఉదయ్ గౌడ్, మరియు తిరంగా యూత్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

